# సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధికి 10 కోట్ల నిధులు మంజూరు జిఓ విడుదల



సంగారెడ్డి, నవంబర్ 2, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-సంగారెడ్డి అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కొరకు 10 కోట్లు నిధులు క్రీడల అభివృద్ధి కొరకు ఇండోర్ స్టేడియం లో సైనాథటిక్ కోర్టులు బాస్కెట్ బాల్ వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖో ఖో, కబ్బడి,హాండ్ బాల్ , అధునాతన హంగులతో ఇండోర్ స్టేడియం మరియు వాకింగ్ ట్రాక్, లైటింగ్ అథ్లెటిక్ కోర్ట్ వివిధ క్రీడల అభివృద్ధి అంబెద్కర్ స్టేడియం లో జరుగుతుందని తెలిపిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అడిగిన వెంటనే 10 కోట్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, జగ్గారెడ్డిలో ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో లో జూలకంటి ఆంజనేయులు కూన సంతోష్ తదితరులు పాల్గొన్నారు.






# ధర్మో రక్షతి రక్షితః



- అందరికీ ప్రీతిపాత్రమైనది కార్తీకమాసం
- కార్తీక మాస సామూహిక వనభోజనాలు పవిత్రమైనవి
- మానవ సేవయే మాధవసేవ
- శ్రీశ్రీశ్రీ 1008 మహంత్ మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహరాజ్
- శ్రీశ్రీశ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వాములు
- చేసే పనులు చిరస్థాయిగా నిలిచిపోతాయి
- సమాజ సేవకు అందరు పాటుపడాలి
- రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్







సంగారెడ్డి, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-ధర్మాన్ని మీరు రక్షిస్తే ధర్మం మిమ్మల్ని కాపాడుతుందని (ధర్మో రక్షతి రక్షితః ) అని , మానవ సేవయే మాధవసేవ శ్రీశ్రీశ్రీ 1008 మహంత్ మహామండలేశ్వర్ సిద్దేశ్వరానందగిరి మహరాజ్ అన్నారు.

ఆదివారం గంగా సహిత ఉమామహేశ్వర శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ సామూహిక వనభోజనాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీశ్రీశ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వాములు, సంఘం రాష్ట్ర జిల్లా కమిటీ వారితో కార్యక్రమాన్ని ప్రారంభించారు.

2లో

ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ అందరికీ ప్రీతిపాత్రమైనది కార్తీకమాసం అని, అందులో దీపారాధన ప్రముఖ పాత్ర వహిస్తుందని, విభూతి ధారణ , లింగ ధారణ చేయడం అనాదిగా వస్తున్న ఆచారం అని గుర్తు చేశారు. అందులో-కార్తీక మాస సామూహిక వనభోజనాలు పవిత్రమైనవన్నారు. ప్రతి ఒక్కరు ఇతరులకు సహాయం చేయడం నేర్చుకోవాలన్నారు .





# ఘనంగా బ్రహ్మంగారి జయంతి

రేగోడ్ ప్రజా జ్యోతి (నవంబర్ 2): మండల కేంద్రంలో గల తెలంగాణ ఏకైక మఠం విరాజిల్లుతున్న పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠంలో బ్రహ్మంగారి జయంతి ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. స్వాములవారికి అభిషేకము, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారికి డోలారోహణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అనంతరం గుడికాడి రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు మఠం అభివృద్ధి కి సహకరించిన దాతలకు, శిష్య బృందానికి సత్కరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీధర్ గుప్తా, నాయకులు గొల్ల నర్సింలు, రాధా కిషన్, అల్లదుర్గం మాజీ జెడ్పిటిసి మమతా బ్రహ్మం, మాజీ పిఎస్ ఎస్ డైరెక్టర్ శివాజీ రావు, చెన్నప్ప,అంతన్నగారి రమేష్, వీరేశం, పూర్ణచందర్, పూజారి శివకుమార్ పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలి





## జిల్లా కలెక్టర్ హౌసింగ్ ఎండి తో కలిసి కొల్లూరు టు బిహెచ్కె ను సందర్శించిన కలెక్టర్

–కొల్లూరు టు బిహెచ్కె లో సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించనున్నపి హెచ్ సి, ఉన్నత పాఠశాలలకు శంకుస్థాపన చేయనున్న మంత్రులు పటాన్చెరువు మండలం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు టు బిహెచ్కె కాలనీ ని ఆదివారం జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య , తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ తో కలిసి సందర్శించారు. కొల్లూరు టు బిహెచ్కె లో సీఎస్సార్ నిధులతో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల పార్క్ నిర్మాణం పనులకు సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ లు శంకుస్థాపన చేయనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ తో కలిసి కొల్లూరు టు బిహెచ్కె కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రుల శంకుస్థాపన చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఉన్నత పాఠశాల, పార్క్ స్థలాలను కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి లు పరిశీలించారు ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం జరగనున్న మంత్రుల పర్యటనను విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా టు బిహెచ్కె లో నివాసం ఉంటున్న లబ్ధిదారులతో కలెక్టర్ గృహనిర్మాణ శాఖ ఎమ్ డి లు సమావేశమయ్యారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు టు బిహెచ్కె ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గృహ నిర్మాణ శాఖ ఎమ్ డి,లు లబ్ధిదారులకు తెలిపారు. సోమవారం జరగనున్న శంకుస్థాపన సందర్భంగా భారీ బహిరంగ సభ ఏర్పాటుకు అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ చలపతిరావు, డిఇఓ వెంకటేశ్వర్లు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## తరగతి గదిలో ఫ్యాన్ తగిలి విద్యార్థి కి గాయాలు

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం



శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 02: శివ్వంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో చదువుకుంటున్న హర్షవర్ధన్ కు తరగతి గదిలో ఫ్యాన్ తగిలి తీవ్ర రక్త గాయాలైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, ఇస్మాయిల్ ఖాన్ పేటకు చెందిన హర్షవర్ధన్, శివ్వంపేట మండల కేంద్రంలోని ఎస్టీ హాస్టల్లో ఉంటూ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్నాడు గురువారం నాడు మధ్యాహ్నం భోజన సమయానికి క్లాస్ రూమ్ లో బెంచ్ పై నుంచి కిందికి దూకే క్రమంలో సీలింగ్ ఫ్యాన్ తలకు తగలడంతో రక్త గాయాలయ్యాయి,తీవ్ర రక్తస్రావం కావడంతో తోటి విద్యార్థులు ఉపాధ్యాయులకు సమాచారం అందించారు, వెంటనే హర్షవర్ధన్ ను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి తీసుకెళ్లి డాక్టర్ ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం 108 అంబులెన్స్ లో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విద్యార్థిని పరీక్షించిన వైద్యులు తల భాగంలో 9 కోట్లు వేసి చికిత్స చేశారు.

## ధర్మో రక్షతి రక్షితః

**సంగారెడ్డి , నవంబర్ 2 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

మనిషి పుట్టడం గిట్టడం ఖాయమని కానీ మరణించిన తర్వాత కూడా ఆయన పేరు నిలవాలంటే చేసిన కృతులే అందుకు నిదర్శనం అన్నారు.

కార్తీక మాసంలో హరిహరులిద్దరూ తమ భక్తుల కోరికలు తీర్చడానికి వేసి చూస్తుంటారన్నారు. తెలిసి తెలియక నామ ఉచ్చరణ చేస్తే భవసాగరం దాటవచ్చు అన్నారు .

గత పూర్వీకులు చేసిన కృతులను మనం ఇలా గుర్తించుకుంటున్నాము, మనం చేసే కృతలను కూడా కి నిద్ర వల్ల వారు గుర్తుంచుకునే విధంగా మెలగాలని సూచించారు. అనంతరం శ్రీశ్రీశ్రీ ష. బ్ర. 108 శివయోగి శివాచార్య స్వాములు మాట్లాడుతూ ఇతరులకు సహాయం తమకు తోచిన సాయం చేయాలన్నారు .

ముఖ్యంగా ఈ కార్తీకమాసంలో ఉదయం నిద్ర లేచి దీపారాధన చేయడం, సాయంకాలం దీపారాధన చేయడం, కార్తీక పురాణాన్ని చదవడం వినడం చేస్తే జీవితం ధన్యం అవుతుందన్నారు చేసే పనులు చిరస్థాయిగా నిలిచిపోతాయని,
సమాజ సేవకు అందరు పాటుపడాలని స్వామిజీ సూచించారు.

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షులు పట్లోళ్ల సంగమేశ్వర్ మాట్లాడుతూ తమ సంఘమా ఆధ్వర్యంలో నూతన కార్యక్రమాలు ఎన్నో చేపట్టడం జరిగిందని కార్యక్రమాల వివరించారు. అటు రాష్ట్ర స్థాయిలోటి జిల్లా స్థాయిలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందులో ఒక భాగమే కార్తిక సామూహిక వనభోజనాలన్నారు. రాష్ట్ర స్థాయిలో క్రికెట్ టోర్నీ నిర్వహించడం చెప్పుకోదగ్గ విషయం అన్నారు. అందుకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం తరఫున దసరా తర్వాత నిర్వహించిన అలాగే బయలు కార్యక్రమాన్ని గుర్తు చేశారు. బసవ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన గుర్తు చేశారు .

మనకు సంఘం ఏమిచ్చింది అని అడిగే ముందు మనం సంఘానికి ఏమిచ్చామని ప్రశ్నించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి సంఘ అభివృద్ధికి పాటుపడాలనైనా సూచించారు. రాష్ట్రస్థాయి తరఫున సంఘ అభివృద్ధికి తమ వంతు సేవలు ఎప్పటికీ అందుతాయని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కార్, టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్, కార్యవర్గ సభ్యులు శివశరణ పాటిల్ , రాష్ట్రపరమేశ్వర్ పాటిల్ , జిల్లా అధ్యక్షులు పృధ్వీరాజ్, గౌరవ అధ్యక్షులు ధనుంజయ, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున్ పాటిల్ , కోశాధికారి రాజు, కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్, జగదీశ్వర్, గోలీశ్వర్, సంగన్న లతోపాటు అనేకమంది సంఘ కార్యవర్గం, వనభోజనాలకు వచ్చిన వారందరూ వారందరూ పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన సందర్బంగ డాక్టర్ డి ఓం ప్రకాష్ కి సన్మానించిన డాక్టర్ బృందం



**కల్హేర్ 2.నవంబర్.ట ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మార్ముల ప్రాంతం నారాయణఖేడ్ నుంచి ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్ గారిని నారాయణఖేడ్ పట్టణం గుత్తి రోడ్ నూతనంగా ప్రారంభించిన ఆర్ బి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రమేష్ , డాక్టర్ బాబులాల్ , సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్లమ్మ దేవాలయం నిర్మాణానికి మహేష్ గుప్తా 75 వేల రూపాయలు విరాళం



**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 02:**
మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఏదుల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవి దేవాలయం నిర్మాణం గాను శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు పబ్బా మహేష్ గుప్తా తన వంతుగా 75 వేల రూపాయల విరాళాన్ని దేవాలయం నిర్వాహకులకు అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా మహేష్ గుప్తా మాట్లాడుతూ భక్తి భావంతోనే ఎల్లమ్మ దేవి దేవాలయం నిర్మాణానికి నిర్వాహకులు అడగగానే విరాళం ఇవ్వడం జరిగిందన్నారు,శివ్వంపేట మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో కూడా నిర్మించిన వివిధ దేవాలయాల నిర్మాణానికి విరాళాలు అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు, ఎదులాపూర్ గ్రామానికి చేరుకున్న మహేష్ గుప్తా దేవాలయం నిర్మాణపు పనులను కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఎదురుల్లాపూర్ గ్రామస్తులు మాట్లాడుతూ అడిగిన వెంటనే కాదనకుండా భక్తి స్వభావి అయిన మహేష్ గుప్తా విరాళం అందజేయడం సంతోషకరమని వారు మహేష్ గుప్తాకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,,

# కోనాపూర్ పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలి

### సమస్యను అధికారుల దృష్టికి తెచ్చిన ప్రజలు .. మూడు నెలలుగా పారిశుద్యం పై నిర్లక్ష్యం







**కొల్చారం నవంబర్ 2 (ప్రజా జ్యోతి)**
పంచాయితీ కార్యదర్శి నిర్లక్ష్యంతో మూడు నెలలుగా చెత్త ట్రాక్టర్ కదలకపోవడంతో ట్రాక్టర్ పైనే మొలకలు వచ్చిన దుస్థితి. మండలంలో ని కోనాపూర్ గ్రామం లో నెలకొన్నది. పంచాయతీ కార్యదర్శి పని తీరు ఇందుకు నిదర్శనం. కార్యదర్శి డ్యూటికి రాకుండా విధులు విస్మరించిన మండల స్థాయి అధికారుల నుండి కలెక్టర్ వరకు ఏమి చేయలేరని ధీమాతో కార్యదర్శి విధులలో నిర్లక్ష్యం చేయుచున్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేస్తూ పట్టించుకోక పోవడంతో గ్రామంలో పారిశుధ్యం పడకేసింది. గ్రామంలో ప్రత్యేక అధికారి పాలన ఇలా కొనసాగుతుంది. గ్రామములో సమస్యలు ఉన్న ప్రత్యేక అధికారికి సమస్యలు చెప్పుకుందామన్న అధికారి అందుబాటులో ఉండడం లేద ని ప్రజలు ఆవేదన వ్యక్తం చేయు చున్నారు. సర్పంచి పదవి కాలం ముగిసినప్పటి నుండి గ్రామమును పట్టించుకునే నాధుడే కరువయ్యారు. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త చెదారం పేరుకుపోయింది ఇటీవల కురిసిన వర్షానికి డ్రైనేజీల్లో చెత్త పేరుకుపోయి గడ్డి ఏపుగా పెరిగి దోమల ఉధృతి చెంది గ్రామంలో ప్రజలు అనారోగ్యాల బారిన పడే పరిస్థితి ఏర్పడుచున్నది అని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేయుచున్నారు. కోనాపూర్ గ్రామపంచాయితీ కార్యదర్శి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఉన్నత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేయుచున్నారు.

**మా దృష్టికి రాలేదు... ఎంపీడీఓ**

కోనాపూర్ పంచాయతీ కార్యదర్శి విషయమై ఎంపీడీవో ను వివరణ కోరగా కోనాపూర్ గ్రామానికి సంబంధించిన ఫిర్యాదు మా దృష్టికి రాలేదన్నారు. గ్రామ సమస్యల విషయమై నిర్లక్ష్యం చేస్తే కార్యదర్శి పై చర్యలు తీసుకుంటామన్నారు.

# పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

### నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాజిరెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 02:**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు,శివ్వంపేట మండలం సికింద్లాపూర్ గ్రామంలో అదే గ్రామానికి చెందిన రాములమ్మ,లక్ష్మయ్య గౌడ్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారు, మండలంలో సికింద్లాపూర్ మొదటగా నిర్మించుకున్న లబ్ధిదారుల ఇల్లును నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు,ఈ సందర్భంగా ఆవుల రాజి రెడ్డి మాట్లాడుతూ మండలంలో చాలా గ్రామాల్లో కూడా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు,రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు నిరుపేదల కోసం అమలు చేస్తుందని ఆయన అన్నారు,గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలో స్థానిక పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు పెద్దపట్లూరి మాధవరెడ్డి,పులిమామిడి నవీన్ గుప్తా,పి సుధీర్ రెడ్డి,గోమారం మాజీ ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్,గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,నాయకులు మల్లేష్ యాదవ్, ఆంజనేయులు,లష్కరి ఆంజనేయులు తదితరులు ఉన్నారు,

